



గురువులు

విచారణ

బాలల శ్రీరామకృష్ణ









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి, జ్ఞాన, ధర్మ ప్రచారార్థం మహానుభావులైన శ్రీ రామకృష్ణ మఠ్ వెబ్ సైట్ వారు ఉచితంగా విలువైన మాసపత్రికలను ఆన్ లైన్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు.వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్(http://www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. ఈ మాసపత్రికలు క్రొత్తవా లేక పాతవా? అని చూడకుండ, అందులోగల రత్నాలలాంటి విషయాలను తెలుసుకోవటానికి ప్రయత్నం చేయగలరు అని మనవిచేసుకొంటున్నాము..

ఈ మాసపత్రికలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) రామకృష్ణ మఠ్ వెబ్ సైట్: http://www.rkmath.org
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt


ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

రామకృష్ణ మఠ్ వారి వెబ్ సైట్

http://www.rkmath.org



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన ‘ఇచ్ఛ’ (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014



బాలల శ్రీరామకృష్ణ



బాలల శ్రీరామకృష్ణ

చిత్రాలు : ప్రసాద్

రామకృష్ణ మఠం
దోమలగూడ
హైదరాబాదు-500 029



Published by
The President
Ramakrishna Math
Domalguda, Hyderabad - 29.


VI-3M -1-2009
ISBN 81-7120-788-X

Printed in India at
Charitha Impressions
Hyderabad.

కలకత్తానుండి సుమారు డెబ్భైమైళ్ళ దూరంలో వుండే ఒక చిన్నపల్లె. ఎక్కడ చూసినా కన్నులకింపుగా పచ్చని బయళ్ళు. అదే కామార్పుకూరు.



సుమారు నూటయాభై సంవత్సరాల క్రితం ఆ పల్లెలో ''ఖుదీరామ్'' అనే సద్బ్రాహ్మణుడుండేవాడు. ఆయన భార్య చంద్రమణీదేవి. వీరు దైవభక్తిపరాయణులు, సత్యవ్రతులు; పవిత్రహృదయులు. కల్లాకపటాలు ఎరుగని పసిపిల్లలవలె వుండేవారు. ఆ గ్రామస్థుల ప్రేమాదరణలకు, మర్యాదకు పాత్రులైనవారెవరైనా వుంటే వా రీ పవిత్ర దంపతులే!







బీహారు రాష్ట్రంలో 'గయ' ఒక సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం. వేలాది యాత్రికులు గయలో నెలసిన గదాధరుణ్ణి దర్శించేందుకు అక్కడికి వెళ్లేవారు. క్షుదీరాంకూడా తన అరవయ్యవ ఏట ఆ మహావిష్ణువును దర్శించేందుకు తీర్థయాత్ర వెళ్లాడు.




గయలో ఉండేటప్పుడు క్షుదీరాంకు ఒక వింత కల వచ్చింది. ఆ కలలో శంఖచక్రగదాపాణియైన శ్రీమన్నారాయణుడు కనిపించాడు.







గయలో కొన్నిరోజులు ప్రశాంతంగా గడిపిన తర్వాత ఖుదీరాం స్వగ్రామానికి తిరిగివచ్చాడు. చంద్రమణీ తనకు కలిగిన దివ్యానుభవాన్ని ఆయనతో చెప్పింది.
నిజమే! శ్రీమన్నారాయణుడు నా స్వప్నంలో కనిపించి మన కుమారుడిగా జన్మిస్తానని పలికాడు.
ఫిబ్రవరి 18న తారీఖు, 1836న సం॥ చంద్రమణీ దేవి ఒక చక్కని మగబిడ్డను కన్నది. ఈ బిడ్డడే కొంతకాలం తర్వాత అవతారపురుషుడై, సనాతన ధర్మాన్ని పునరుద్ధరింపజేసేందుకు అవతరించిన శ్రీరామకృష్ణ పరమహంస.
గయలోని గదాధరుడే మనకు బిడ్డగా పుట్టినందువల్ల ఈతడికి 'గదాధరు'డనే నామకరణం చేద్దాం!
జ్యోతిషశాస్త్రంలో ఆరితేరిన ఖుదీరాం తన బిడ్డడు ఒక మహామేధావి అనీ, ఈ యావత్ప్రపంచానికి కాబోయే జగద్గురువని వెంటనే గ్రహించాడు. ఈ అందమైన పాపడు ఆ ఊరివారందరికీ ముద్దుబిడ్డ. అతణ్ణి రెండు రోజులు చూడకపోతే వారి మనస్సు కలవరపడేది.
మీకు మాత్రంకాదు, ఊరివారందరికీ ఈ అందాలొలికే గదాధరుడే ముద్దుబిడ్డ.



ఈ చిన్నారి బాలుడి ముఖం ఎలా దివ్య కాంతితో ప్రకాశిస్తూ వుంది!
ఈ పాపడి ఆకర్షణీయమైన కళ్లను చూస్తూవుంటే ఇంకా చూడాలనిపిస్తున్నది.
ఈ పాపడు ఎంత అందంగా వున్నాడు. ఈతడి చిలిపిచేష్టలు ఆనందపరవశంగా వున్నాయి.


క్షుదీరాం ఒడిలో కూర్చొని బాలగదాధర్ రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలనుంచి మంచి మంచి కథలు వింటూండేవాడు. అతడిది అసాధారణ తెలివి. ఒక్కసారి విన్న విషయాన్ని అనేక సంవత్సరాల తర్వాత తు.చ. తప్పక జ్ఞాపకముంచుకొనేవాడు.



గదాధర్ ఏకసంథాగ్రాహి కనుక తండ్రివద్ద విన్న కథలను, పురాణాలలోని కథాపాత్రలను తన ఊరి ప్రజలముందు నాటకాల్లోను, పాటల మూలంగాను అభినయిస్తూ, నటన చేసేవాడు.


బాల గదాధర్‌ని గ్రామంలో వుండే పీథబడిలో చేర్పించారు. మంచి గుణాలన్నీ అతడికి పుట్టుకతో రావడంవల్ల పిల్లలందరికీ ఈతడంటే ప్రాణం.





వర్షాకాలంలో ఒకనాడు గదాధర్ పచ్చని బయళ్లమీదుగా నడుచుకుంటూ వస్తున్నాడు. అప్పుడు నల్లని మేఘాల మధ్య తెల్లని కొంగలు గుంపుగా ఎగరడం చూశాడు. ఈ సుందరదృశ్యాన్ని చూస్తూ వుండగానే అతడి మనస్సు ఆనందపరవశమైంది; అలాగే మూర్ఛపోయాడు. ఇదే శ్రీరామకృష్ణుడి మొట్టమొదటి దివ్యానుభవం.


గదాధరుడి ఏడవ ఏట ఖుదీరాం చనిపోయాడు. పసివాడే ఐనా గదాధరుడు తల్లి దుఃఖాన్ని మరపించేం దుకు ఇంటిపనుల్లో సహాయంచేస్తూ ఆమెకు మరింత ప్రేమపాత్రుడయ్యాడు.




పూరి జగన్నాథానికి యాత్రవెళ్లే సన్యాసులు కామార్పుకూరు మీదుగా వెళ్లడం వాడుక. గదాధరుడికి వాళ్లపట్ల ఎంతో ప్రీతి. వారికి కట్టెలు సేకరించడం, మంచినీళ్లు తెచ్చి ఇవ్వడం - ఇలాంటి పనులన్నీ చేసిపెట్టేవాడు.



కామార్పుకూరుకి రెండుమైళ్లదూరంలో 'అనూరు' అనే చిన్నగ్రామం వుంది. ఆ గ్రామంలో ప్రసిద్ధి పొందిన దేవాలయం - విశాలాక్షి దేవాలయం. ఒకసారి కామార్పుకూరు నుంచి కొందరు స్త్రీలు అక్కడికి వెళ్తూ గదాధరుణ్ణి తమ వెంటబెట్టుకువెళ్లారు. గదాధరుడు చెవులకింపైన భక్తిగీతాలు మనోహరంగా పాడుకొంటూ తోడివారందరిని ఆనందింపజేశాడు. కానీ హఠాత్తుగా పాడడం ఆగిపోయింది.






ఆ స్త్రీలలో ఒక భక్తురాలు వుంది; పేరు ప్రసన్నమయి. ఆమె గదాధరుణ్ణి ప్రత్యక్షదైవంగా భావించేది. "మహాతల్లి విశాలాక్షి ఈ పిల్లవాణ్ణి ఆవేశించింది. ఆ తల్లి పవిత్రనామాన్ని అతడి చెవిలో ఉచ్చరించండి. స్పృహ వస్తుంది" అని ఆమె అన్నది.

మహాశివరాత్రి పర్వదినం. వీథి నాటకంలో శివుడుగా నటించవలసిన మనిషి జ్వరంతో పడకపెట్టాడు. నటనలో మేటి అయిన గదాధరుణ్ణే స్నేహితులంతా శివుడిగా నటించాలని పట్టుపట్టారు.




గదాధరుణ్ణే శివుడిగా అలంకరించారు. శరీరమంతా విభూతి పూసుకుని పులిచర్మం ధరించిన గదాధర్ అచ్చంగా పరమేశ్వరుడిలా కనపడ్డాడు. రంగస్థలానికి రావడంతోనే బాహ్యస్పృహ తప్పింది, అతడి మనస్సు శివమయమైంది. నాటకం ఆపివేయాల్సి వచ్చింది.


గదాధరుడు చదువుసంధ్యల విషయం అంతగా పట్టించుకోలేదు. కాని పనికిమాలినవాడుగా మాత్రం వుండలేదు. అందమైన బొమ్మలు చిత్రించడంలో, మట్టితో అందంగా విగ్రహాలు చేయడంలో, నాటకాలలో మనోహరంగా నటించడంలో ఎంతో ఉత్సాహం చూపాడు.




ఊరిబైట మామిడితోట. ఇదే గదాధర్, స్నేహితులు ఆడుకునే చోటు. తాను వీధినాటకాల్లో చూసిన రామాయణ, మహాభారత ఘట్టాలు ఆ తోటలో స్నేహితులతో నటించేవాడు. మనోహరంగా పాడేవాడు, నృత్యంచేసేవాడు. అతడికిఅన్నీ కంఠస్థం. అతడిది సహజ కౌశలం.



గదాధర్ అన్న రాంకుమార్ కలకత్తాలో ఒక సంస్కృత పాఠశాల నడుపుతున్నాడు. తనకు బడి విషయంలో సహకరించడానికీ, గదాధరుడికి చదువు నేర్పడానికీ, తమ్ముణ్ణి కలకత్తాకు తీసుకువచ్చాడు రాంకుమార్. కాని ఎప్పటిలాగే గదాధర్ చదువుసంధ్యల విషయం పట్టించుకోలేదు.



కొంత కాలానికి కలకత్తాకు దగ్గరలో వున్న దక్షిణేశ్వరంలో ఒక కాళికాదేవాలయం నిర్మించబడింది. దాన్లో గదాధర్ పూజారి అయ్యాడు. అతడి పూజ చూసేవారికి కన్నులపండువుగా వుండేది. జగన్మాతను అలంకరిస్తూ మైమరచిపోయేవాడు. తన్మయత్వంలో చెవులకింపుగా పాడేవాడు.




ఈ దక్షిణేశ్వరంలోనే గదాధర్ అద్భుతమైన ఆత్మసాధనలు చేసి శ్రీరామకృష్ణ పరమహంసగా ప్రసిద్ధి పొందాడు. ఆతడికి కాళీమాత కేవలం ఒక మట్టిబొమ్మ కాదు - ఆమె ప్రాణవంతమైన దేదీప్యమానంగా వెలిగిపోతూండే చైతన్యరూపిణి.

శ్రీరామకృష్ణకూడ ఇట్టి దర్శనానికే - జగన్మాతను కళ్లెదురుగా, ప్రత్యక్షంగా చూడ పరితపించాడు.





రోజులు గడిచాయి. జగన్మాతను ప్రత్యక్షంగా చూడాలనే ఆకాంక్ష అతడిలో విపరీతంగా పెరిగిపోయింది. రాత్రింబవళ్లు నిద్రమానేశాడు. అమ్మ సాన్నిధ్యాన్ని విగ్రహంలో చూసినప్పటికీ అతడికి తృప్తి కలుగలేదు. అమ్మను కళ్ళెదురుగా చూడాలన్న ఆవేశంతో వెర్రివాడిలా అయిపోయాడు. ఎప్పుడూ జగన్మాత స్మరణయే - ఆమె ధ్యానమే.




ఈ అద్భుత ఆత్మసాధనలో అతడికి రోజు లెలా గడచాయో తెలియదు.

అతడికి ఆకలి దప్పులు పోయాయి. నిద్ర పలాయనమైంది. ఎప్పుడూ 'అమ్మా! అమ్మా!' అంటూ పిలుస్తున్నాడు. ప్రక్కనే వున్న పంచవటికి అర్ధరాత్రి వెళ్లేవాడు. రాత్రంతా ధ్యానంలో గడిపేవాడు.




జగన్మాతను దర్శించాలన్న ఆకాంక్ష నాటినాటికి పెరిగిపోతూవుంది. అమెకై ఏడ్చాడు, ఎంతగానో రోదించాడు. సాయంకాలాల్లో గంగాతీరానికి వెళ్లి మట్టిపై పొర్లుతూ విలపించేవాడు. ''అమ్మా! ఇంకోరోజు గడచిపోయింది! ఇంకా నాకు దర్శన మివ్వలేదే!''
సర్వం కోల్పోయిన లోభిలాగ ఏడుస్తున్నాడు.
దేవుడికై ఇలా ఏడ్చిన వారిని నేను ఈవరకు చూడలేదు.


జగన్మాతను దర్శించే తీరాలన్న తీవ్ర ఆవేశం అతడి ధోరణిలో ఇన్నిమార్పులు తీసుకువచ్చింది. ఇవన్నీ అర్థం చేసుకోలేని కొందరు ఇతడికి నిజంగా పిచ్చి పట్టిందని నిశ్చయం చేశారు.
బహుశా ఈతడు తన తల్లిని కోల్పోయివుంటాడు. అందుకే దుఃఖాన్ని ఆపుకోలేక ఇలా వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు.
ఈతడికి నిజంగా పిచ్చి పట్టింది. అందుకే ఏవేవో పిచ్చిపనులు చేస్తున్నాడు.


జగన్మాతను ఈ క్షణమే దర్శించాలి - లేకపోతే ఈ జీవితాన్ని అంతం చేసుకోవాలి - అతడి ఆవేశం ఇటువంటి నిర్ణయానికి అతణ్ణి ప్రేరేపించింది.



గోడకు తగిలించబడివున్న కాళికాదేవి ఖడ్గాన్ని చేతబట్టుకుని, ఆత్మహత్యకు ఉద్యుక్తుడైన మరుక్షణమే జగన్మాత సాక్షాత్కరించింది. శ్రీరామకృష్ణుడికి ఆనందంతో ఒళ్లంతా పులకరించిపోయింది. అమ్మ తన ముద్దుబిడ్డను లాలించింది.



శ్రీరామకృష్ణుడు పిచ్చివాడైపోయాడనే పలు వదంతులు తల్లి చంద్రమణీదేవి చెవిలోపడ్డాయి.




శ్రీరామకృష్ణుడు తనను గురించి చుట్టుప్రక్కలవారు ఏమనుకుంటారన్న విషయం పట్టించుకోలేదు. అతడికి అమ్మ దర్శనమిచ్చింది. జగన్మాతను మళ్లీమళ్లీ చూడాలన్న అభిలాష ఒక్కటే.

శ్రీరామకృష్ణుడికి ఇరవైమూడేళ్లు. చంద్రమణీదేవి తన కుమారుడికి పెళ్లి నిశ్చయం చేసింది. ముందు ఆమె శంకించింది - కుమారుడు పెళ్లికి సమ్మతిస్తాడా అని! కానీ ఆశ్చర్యం! తనకోసం ఒక వధువు జయరాంబాటిలో సిద్ధంగా వుందని తల్లితో అన్నాడు.




ఐదేళ్ల బాలిక శ్రీ శారదామణీదేవితో శ్రీరామకృష్ణుడి వివాహం ఎంతో వైభవంగా జరిగింది.

పెళ్లి తర్వాత శ్రీరామకృష్ణుడు దక్షిణేశ్వరం వెళ్లినదే తడవుగా మళ్లీ సాధనల్లో మునిగిపోయాడు. దైవ సంకల్పమో అన్నట్లు ఆధ్యాత్మిక గురువులొక్కొక్కరుగా రామకృష్ణుడి వద్దకు రాసాగారు. మొట్టమొదట భైరవీ బ్రాహ్మణీ అనే తాంత్రిక సన్యాసిని వచ్చింది.



భైరవి సహాయంతో తంత్రశాస్త్రాలలోని అరవైనాలుగు సాధనలన్నిటిని పూర్ణంగా నేర్చుకొని జగన్మాతను సాక్షాత్కరించుకున్నాడు శ్రీరామకృష్ణుడు.



సాక్షాత్తు భగవంతుడే శ్రీరామకృష్ణుడుగా అవతరించాడని భైరవీ బ్రాహ్మణీ స్పష్టంగా గ్రహించింది. మానవులందరినీ ఉద్ధరించడానికే ఈ అవతారమని ఆమె లోకానికంతా చాటి చెప్పింది.

ఒకసారి వైష్ణవ సంప్రదాయానికి చెందిన 'జటాధారి' అనే సాధువు దక్షిణేశ్వరం వచ్చాడు. అతడివద్ద 'రాంలాలా' అనే బాలరాముడి విగ్రహమొకటి వుండేది. దానికి రోజు స్నానం చేయించి, నైవేద్యమర్పించి పూజ చేసేవాడు.





బాలరాముడు జటాధారితో ఆడుకోనడం శ్రీరామకృష్ణుడే చూశాడు. కానీ కొంత కాలానికి రాంలాలాకు శ్రీరామకృష్ణుడిపై ఎంతో ప్రీతి ఏర్పడింది. రాంలాలా ఎన్నోసార్లు చిలిపి చేష్టలతో ఆతణ్ణి విసిగించి వేసేవాడు

ఈ బాలరాముడు నా వద్ద చాలాకాలం వుంటూ నన్ను ధన్యుణ్ణి చేశాడు. ఇప్పుడు రాంలాలా మీ వద్దనే వుండ ఆశిస్తున్నాడు. కాబట్టి ఆతణ్ణి మీ వద్దనే వదలివేస్తున్నాను.



తన ప్రాణంగా చూసుకుంటున్న రాంలాలాను శ్రీరామకృష్ణుల కప్పగించి జటాధారి వెళ్ళిపోయాడు.



మరికొంత కాలానికి తోతాపురి అనే దిగంబర సాధువు దక్షిణేశ్వరం వచ్చాడు. అతడు ప్రసిద్ధి పొందిన అద్వైత వేదాంతి. 40 సంవత్సరాలు కఠోర సాధనచేసి నిర్వికల్పసమాధిని పొందిన మహనీయుడితడు. శ్రీరామకృష్ణుణ్ణి చూడగానే అతడు అద్వైత సాధనకు తగిన అధికారి అని తెలుసుకున్నాడు.
నాయనా! నీకు అద్వైత సాధన నేర్పాలని వుంది. నేర్చుకుంటావా?
నాకేం తెలుసు? ముందు మా అమ్మ నడగాలి. అమ్మ సమ్మతిస్తే తప్పక నేర్చుకుంటాను.
శ్రీరామకృష్ణుడు జగజ్జనని కాళికతో ప్రత్యక్షంగా మాట్లాడేవాడని తోతాపురి కెలా తెలుస్తుంది?


శ్రీరామకృష్ణుడు తిన్నగా కాళికా దేవాలయానికి వెళ్లాడు.
అమ్మా! తోతాపురి నాకు అద్వైత సాధన నేర్పుతా నంటున్నాడు. నేర్చుకో మంటావా?
అవును నాయనా! నీకోసమే ఆయన్ను యిక్కడకు రప్పించాను.

తన ఇరవై ఎనిమిదవ ఏట శ్రీరామకృష్ణుడు తోతాపురి వద్ద సన్యాసం పుచ్చుకున్నాడు. ఆయనను గురువుగా స్వీకరించి అద్వైత సాధన ప్రారంభించాడు.



నలభై సంవత్సరాల కఠోర సాధన ఫలితంగా తోతాపురికి సిద్ధించిన నిర్వికల్పసమాధి ఈతడికి ఒకే రోజులో సిద్ధించింది. ఏకధాటిగా మూడురోజులు పరమానంద స్థితిలో వుండిపోయాడు.



మహమ్మదీయులు అల్లాను ఎలా ప్రార్థిస్తారో తెలుసుకోవాలనుకొన్నాడు శ్రీరామకృష్ణుడు. అప్పుడు ఇస్లాం సంప్రదాయానికి చెందిన ఫకీరు ఒకాయన దక్షిణేశ్వరం వచ్చాడు. ఆయన్ను గురువుగా స్వీకరించి, మూడు రోజులు ఇస్లాం సాధనలు అభ్యసించాక దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న మహమ్మదునబీ తనను సమీపిస్తూ తనలో లీనమైపోవడం చూశాడు.



క్రైస్తవులు దేవుణ్ణి చేరే సాధనామార్గాన్నికూడ తాను అవలంబించి చూడాలని తలచాడు శ్రీరామకృష్ణుడు. అట్టి మనఃస్థితిలో ఆయన మేరీమాత ఒడిలో కూర్చున్న క్రైస్తు చిత్రాన్ని చూడడం తటస్థించింది. అప్పుడు ఆ బొమ్మలు సజీవాలైనట్లూ, వారి శరీరాలనుండి దివ్యజ్యోతి కిరణాలు తనలో చేరుతున్నట్లూ చూశాడు.



తర్వాత ఏకధాటిగా మూడురోజులు సదా క్రైస్తును గూర్చే ధ్యానించేవాడు. నాలుగవరోజు పంచవటీవైపు వెళ్లుతుండగా సాక్షాత్ ఏసుక్రీస్తు తన ముందు నిలబడి వుండడం చూశాడు.




శ్రీరామకృష్ణుడు దాస్యభావం చేపట్టాడు. అచ్చం హనుమంతుడిలాగే మసలేవాడు. త్వరలోనే ఆయనకు సీతాదేవి దర్శనం లభించింది. ఆమెకూడ అతడిలో లీనమైంది. ఇందరు దేవీ దేవతలు ఆయనలో లీనమైనందున ఆయన సర్వదేవ దేవీ స్వరూపుడయ్యాడు.






కాశీ క్షేత్రంలో సాక్షాత్తు పరమేశ్వరుడే అక్కడ చనిపోయినవారికి తారకమంత్రాన్ని ఉపదేశిస్తూ మోక్షాన్ని ప్రసాదించడాన్ని చూశాడు.


శ్రీ శారదాదేవి తన భర్తకు పరిచర్యలు చేసేందుకు దక్షిణేశ్వరం వచ్చింది. శ్రీరామకృష్ణ ఆమెను ప్రేమ పూర్వకంగా ఆదరిస్తూ ఆత్మసాధనల నెన్నిటినో నేర్పాడు.






వారు సాధారణ భార్యాభర్తలుగా కాకుండా సకల మానవాళికాదర్శంగా జీవించారు. వారు పరస్పరం దేవునిగా భావించుకున్నారు. ఒకసారి శ్రీరామకృష్ణ శ్రీ శారదను జగన్మాత స్థానంలో కూర్చొనజేసి ఆమెను పరాశక్తిగానే పూజించాడు.


పేరుప్రతిష్ఠలన్నా విషయభోగాలన్నా గిట్టని శ్రీరామకృష్ణ ఆధ్యాత్మిక పథంలో ఇంతవరకు ఎవరూ పొంది వుండనంతటి పారమార్థిక సంపదను పొంది, భవరోగంతో బాధపడుతూండే ప్రజలకి పంచిపెట్టేందుకు ఎంత ఆత్రత చూపాడో వర్ణింప తరమా?




మనవాళ్ల నుద్ధరించేందుకు భగవంతుడే శ్రీరామకృష్ణుడిగా అవతరించాడు. ఆయనతోపాటు ఎందరో నిత్యముక్తులు, నిత్యసిద్ధులుకూడ మానవరూపం దాల్చారు. వీరినందరినీ చూడాలని శ్రీరామకృష్ణుడు పరితపించాడు. కాని అనుకొన్నంత శీఘ్రంగా వారు రావడంలేదు.



ఇలా ప్రతిరోజు సాయంకాలం గది మేడపైకెక్కి వారికై బిగ్గరగా అరిచేవాడు. జగన్మాత సాక్షాత్కారానికై అతడి హృదయం ఎలా పరితపించిందో, పవిత్ర హృదయులైన శిష్యులకోసంకూడ అతడి హృదయమంతగా తహతహలాడింది. అతిస్వల్పకాలంలో ఆయన శిష్యులు ఒక్కొక్కరుగా వచ్చారు.




శ్రీరామకృష్ణుడు తాను పేరుపొందిన జగద్గురువని చాటిచెప్పుకోలేదు. కాని ఆయన ఉపదేశాలన్నీ స్వానుభవ సిద్ధాలవటంతో ఎంతో సారవంతంగా వుండినవి.




శ్రీరామకృష్ణుడి బోధనావిధానం అత్యద్భుతం. చిన్నచిన్న నీతికథల మూలంగాను, హాస్యం ద్వారాను ఉన్నతమైన సత్యాలను పామరులకుకూడ అర్థమయ్యేటట్లు చెప్పేవాడు.

ఆయన శిష్యవర్గాన్ని రెండుగా విభజిస్తే - మొదటి వర్గంవారు భార్యాపిల్లలతో వుంటూ ఆత్మ సాక్షాత్కారానికి పాటుపడే కుటుంబీకులు. రెండవ తెగవారు, భగవంతుడి కర్పించే రాజా పువ్వుల్లాగా సంసార వాసనలంటని పవిత్రహృదయులైన యువకవర్గం వారు.




ఈ యువకులలో పదిహేనుమందికి కావిగుడ్డలను, రుద్రాక్షమాలలను ఇచ్చి సన్యాసాన్ని స్వీకరింప జేశాడాయన. వీరే కొంతకాలానికి శ్రీరామకృష్ణ సేవాసంస్థను స్థాపించారు. శ్రీరామకృష్ణ బోధనలను ప్రపంచమంతా వ్యాపింపజేశారు.

తన నిర్యాణం దగ్గరలోనే వున్నదని గ్రహించిన శ్రీరామకృష్ణుడు నరేంద్రుడికి తాను కఠోరసాధనల ఫలితంగా ఆర్జించుకొన్న తపశ్శక్తినంతటిని ధారపోయాలని సంకల్పించాడు.




నరేంద్రుడికేసి చూస్తూ ఆయన సమాధిస్థితికి వెళ్లాడు. క్షణంలో శ్రీరామకృష్ణుడి శరీరంనుండి ఒక దివ్య జ్యోతి బయలుదేరి నరేంద్రుడిలో లీనమైపోయింది. ఒక దివ్యశక్తి తనలో ప్రవేశిస్తున్నట్లు అనుభవం పొందిన నరేంద్రుడు నిశ్చలధ్యానస్థితుడయ్యాడు.

వాలేపటికి నరేంద్రుడికి బాహ్యస్పృహ కలిగింది. కళ్లు తెరిచి చూశాడు కదా శ్రీరామకృష్ణుడు కన్నీరు మున్నీరుగా తనముందు నిలబడివున్నాడు.



శ్రీరామకృష్ణు డిచ్చిన దివ్యశక్తిని అండగా జేసుకొని వివేకానందుడు మానవశ్రేయస్సుకై తన ప్రాణాల నర్పించాడు.


సుమారు ఆరేళ్ళ నరేంద్రుడికి పారమార్థిక విజ్ఞానాన్ని నేర్పాడు శ్రీరామకృష్ణుడు. నరేంద్రుడు మానవ కోటికంతా మార్గదర్శి అవుతాడని ఆయన అన్నారు.





గొంతులో పుండు బాధ తీవ్రమై మంచం పట్టాడు శ్రీరామకృష్ణుడు. ఇక మూడురోజుల్లో తన శరీరాన్ని చాలించబోతాడనగా నరేంద్రుడిలో ఒక సందేహం తలెత్తింది.





నరేంద్రుడు సిగ్గుపడ్డాడు. లోకశ్రేయంకోసం జగన్మాతే శ్రీరామకృష్ణ రూపంలో వచ్చిందన్న అతడి విశ్వాసం మరింత దృఢమయింది.


శ్రీరామకృష్ణుడి ఆరోగ్యం నాటినాటికీ క్షీణిస్తూ వచ్చింది. చివరకు మాటలాడటానికికూడ శక్తిలేకపోయింది. ఆ స్థితిలోకూడ ఆయున ఒక కాగితంపై నరేంద్రుడు ఈ ప్రపంచానికంతా బోధిస్తాడని రాసి చూపాడు.
నరేంద్రుడి మూలంగా తన సందేశం ప్రపంచంలో నలుమూలల వ్యాపింపజేయుబడుతుందని ఎన్నో సార్లు తన భక్తులకు చెప్పాడు శ్రీరామకృష్ణుడు.


1886 వ సం॥ ఆగస్టు నెల 16వ తేదీన కాళికాదేవి పవిత్రనామాన్ని మూడుసార్లు ఉచ్చరించి శ్రీరామకృష్ణుడు మహాసమాధి నందాడు.
జై కాళి!
పరమహంసదేవుడి స్థూలశరీరం ఈ భూలోకం నుండి అంతర్ధానయిపోయింది.


శ్రీరామకృష్ణుడి భౌతికదేహం దహించబడింది. ఆయున పవిత్ర అస్థులను భక్తులు ఒక పాత్రలో భద్రపరచారు.
జయ రామకృష్ణ!
జయ రామకృష్ణ!
ఓం రామకృష్ణ!
ఓం రామకృష్ణ!
ఓం రామకృష్ణ!


నరేంద్రుడి నాయకత్వంలో సన్యాసిశిష్యులంతా కలకత్తాలో గంగాతీరాన బారానగర్ అనేచోట ఒక మఠాన్ని ఏర్పరచుకొన్నారు. ఇదే మొట్టమొదటి శ్రీరామకృష్ణ మఠం. శ్రీరామకృష్ణుడి జీవితాన్ని ఆదర్శంగా వుంచుకొని వారు తమ కాలాన్ని ఆత్మసాధనలో గడపసాగారు.


శ్రీరామకృష్ణుల స్వహస్తాలతో సన్యాసం స్వీకరించిన యువకులు ప్రస్తుతం తమ పేర్లను సన్యాసాశ్రమానికి అనుగుణంగా స్వీకరించారు. నరేంద్ర 'స్వామి వివేకానంద' అయ్యాడు.


శ్రీ వివేకానందస్వామి భారత
దేశమంతా పర్యటించాడు.
తర్వాత అమెరికాలో జరిగిన
విశ్వమత మహాసభకు హిందూ
మత ప్రతినిధిగా వెళ్లాడు.
అక్కడ వేలాది విదేశీయులకు
హిందూమత విశిష్టతను
చాటిచెప్పాడు. నిద్రపోతున్న
భారతదేశాన్ని మేల్కొలిపాడు.

శ్రీ వివేకానందస్వామి భారతదేశానికి తిరిగివచ్చిన తర్వాత, కలకత్తాకు దగ్గరలో వున్న బేలూరు అనేచోట 'శ్రీరామకృష్ణ సేవాసంస్థ'ను స్థాపించాడు. ఇదే ప్రస్తుతం ప్రపంచమంతటా విస్తృతంగా వ్యాపించిన అసంఖ్యాక శ్రీరామకృష్ణ మఠ శాఖలకు ప్రధాన కేంద్రం.



మా ప్రచురణలు కొన్ని...

బాలలకు శ్రీరామకృష్ణుని కథా

బాలల శంకరుడు

శ్రీ రామకృష్ణ చెప్పిన కథలు

బాలల రామాయణం

వివేకానంద చెప్పిన కథలు (పంచరంగులలో)

బాలల స్వామి వివేకానంద

బాలభక్తులు

బాలల మహాభారతం

హనుమాన్ చాలీసా

బాలల కథామంజరి

శ్రీ కృష్ణావతారము

ISNB 81-7120-788-X

9 788171 207886

రామకృష్ణ మఠం

దోమలగూడ, హైదరాబాదు - 500 029.

www.rktelugubook@gmail.com

Balala Sri Ramakrishna

Rs. 20.00